ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
శుక్రవారం 31 మే 2019

## జూన్‌లో జేఎన్టీయూకే 7వ స్నాతకోత్సవం

జేఎన్టీయూకే ,మే30: కాకినాడ జేఎన్టీయూకే 7వ స్నాతకోత్సవాన్ని జూన్‌లో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. స్నాతకోత్సవంలో అవార్డులు ప్రదానం చేయనున్నామని అదేవిధంగా పీహెచ్‌డీ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంసీఏ, ఎంబీఏ, బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, ఎంఎస్‌కోర్సు విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తామన్నారు. స్నాతకోత్సవానికి సంబంధించిన ఇతరవివరాలను త్వరలో ప్రకటిస్తామని రిజిస్ట్రార్ తెలిపారు.

ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం 31 మే 2019 16 పేజీలు

## జూన్‌లో జేఎన్‌టీయూకే స్నాతకోత్సవం

భానుగుడి సెంటర్(కాకినాడ): జేఎన్‌టీయూ, కాకినాడ ఏడో స్నాతకోత్సవాన్ని జూన్ రెండో వారంలో నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు జేఎన్‌టీయూకే రిజిస్ట్రార్ వి.వి.సుబ్బారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నాతకోత్సవంలో అవార్డులు ప్రదానం చేయనున్నామని, పీహెచ్‌డీ, ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఎంసీఏ, ఎంబీఏ, బీటెక్, బీ.ఫార్మసీ, బీబీఏ, ఎంఎస్ కోర్సుల విద్యార్థులకు డిగ్రీ ప్రదానం చేస్తామన్నారు.

ఆంధ్రభూమి

## జూన్‌లో జేఎన్‌టీయూకే ఏడో స్నాతకోత్సవం

ఆంధ్రభూమి బ్యూరో

కాకినాడ, మే 30: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టియు) కాకినాడ 7వ స్నాతకోత్సవాన్ని జూన్ నెలలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, పిఆర్‌ఓ ప్రొఫెసర్ వివి సుబ్బారావు తెలిపారు. పీహెచ్‌డీలు, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంసీఏ, ఎంబీఏ, బీటెక్, బీ ఫార్మసీ, బీబీఏ, ఎంఎస్ కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే తేదీ ఖరారుచేసి పత్రికాముఖంగా తెలియపరచనున్నట్లు పీఆర్వో ప్రొఫెసర్ వివి సుబ్బారావు తెలిపారు.